
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 309 | బుధవారం 10 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# రామరాజ్యం లక్ష్యంగానే
# కూటమిపాలన

**రాయలసీమను రతనాల సీమ చేస్తా.. అనంతలో అధరహో అనిపించిన సూపర్ సిక్స్ సభ**

**ప్రజల దీవెనలతో హిట్ కూటమి కాంబినేషన్ కొనసాగుతుందని ప్రకటన**

**ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ఒన్ సైడ్ గా గెలిపించండి**

**సూపర్ సిక్స్ విజయోత్సవ వేదికగా ఆటో డ్రైవర్లకు కానుక**

**దసరాకు ఆటో డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించిన సీఎం**

**రప్పారప్పా అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరిక**

**వైసీపీ నాయకుడిది దృతరాష్ట్ర కౌగిలి అని ఎద్దేవా చేసిన ముఖ్యమంత్రి**

**సీమ అభివృద్ధిపై పేటెంట్ మాదేనన్న సీఎం**

**అనంతలో కూటమి సూపర్ సిక్స్ -సూపర్ హిట్ సభలో సీఎం చంద్రబాబు ఉత్సాహభరిత ప్రసంగం**

**అంకుశం ప్రతినిధిఅనంతపురం, సెప్టెంబరు 10:**
కూటమి పార్టీలు తొలిసారిగా ఉమ్మడిగా అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ అదరహో అనిపించింది. బహిరంగ సభకు భారీ సంఖ్యలో జనం, పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ప్రజల ఆశీర్వాదంతో తమ హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని కూటమి నేతలు సభా వేదికగా ప్రకటించారు. అనంతపురంలోని ఇంద్రప్రస్తానగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి 15 నెలల పాలనా విజయాలపై ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ బంపర్ హిట్ అయ్యింది. ముఖ్యమంత్రి - మిగతా2లో





# టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడం మరింత బాధ్యతను పెంచింది

## టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ బాధ్యతల స్వీకరణ

**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 10**
తిరుపతి తిరుమల దేవస్థానంటీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. టీటీడీ ఈవోగా బుధవారం తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ పూర్వపు ఈవో శ్యామలరావు నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డు మెంబెర్ సెక్రటరీ ఎక్స్ ఆఫీసియో గా కూడా ప్రమాణం చేశారు. వీరితో టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు నూతన ఈఓ కు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత అదనపు ఈవో - మిగతా2లో



# నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువాళ్లను సురక్షితంగా రప్పిస్తాం

**300 మందికి పైగా ఉన్నట్లు సమాచారం**

**తొలివిడతగా బీహార్ బార్డర్ కు 22మంది తరలింపు**

**రేపు నేపాల్ బాధితుల తరలింపునకు రంగం సిద్ధం**

**ఖాట్మాండూ నుంచి ప్రత్యేక విమానాల ఏర్పాటు**

**మంత్రులు లోకేష్, అనిత ఆర్టీజీఎల్‌లో మకాం**

**నేపాల్‌లో నెలకొన్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు మంత్రి లోకేష్ ఆరా**

**సమాచారం కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ 9818395787 ఏర్పాటు**



(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 10): నేపాల్‌లో కొనసాగుతున్న అశాంతి, అలజడుల మధ్య చిక్కుకున్న తెలుగు పౌరులను సురక్షితంగా తిరిగి స్వస్థలాలకు తీసుకురావడానికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తున్నట్లు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. నేపాల్‌లో అక్కడి ఆందోళనకారులు బీభత్సం సృష్టించడంతో ఏకంగా అక్కడి ప్రధాని రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అక్కడ పరిస్థితులు ఇంకా కొలిక్కి రాకపోవడంతో వివిధ పనుల నిమిత్తం నేపాల్ వెళ్లి అక్కడే చిక్కుకున్న తెలుగువాళ్లను రప్పించేందుకు బుధవారం వెలగపూడి సెక్రటేరియట్ లోని ఆర్టీజీఎస్ లో మంత్రులు నారా లోకేష్, అనిత మకాం వేసి - మిగతా2లో

## సూపర్ సిక్స్ విజయోత్సవ సభ

# సూపర్ సక్సెస్

**55 డ్రోన్లు, 400 సీసీ కెమెరాలతో నిఘా**

**ఆరు వేల మంది పోలీస్ లతో బందోబస్తు**

**సభ వద్దే కమాండ్ కంట్రోల్ రూం**

**అనంతలోనే రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా**





**(అంకుశం ప్రతినిధి, అనంతపురం, సెప్టెంబర్ 10):**
కూటమి ప్రభుత్వం బుధవారం అనంతపురంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ విజయోత్సవ సభ సూపర్ సక్సెస్ అయ్యింది. రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార గుప్త నగరంలోనే ఉంటూ పర్యవేక్షించారు. హెూం మంత్రి వంగలపూడి అనిత సైతం ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఉమ్మడి అనంతతోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పెద్దఎత్తున పోలీసు అధికారులు, సిబ్బందిని నియమించారు. బందోబస్తును పర్యవేక్షిం చడానికి 28 మంది సీనియర్ ఐపీఎస్ (ఐజీపీ, డీఐజీ, ఎస్పీలు)లు.. - మిగతా2లో

# రామరాజ్యం లక్ష్యంగానే కూటమిపాలన

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఈ భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సభా వేదికపైకి వస్తూనే కూటమి అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ లు సూపర్ సిక్స్ జెండాలతో ర్యాంప్ పైకి వెళ్లి పార్టీ శ్రేణులకు, ప్రజలకు అభివాదం చేశారు. జెండాలు ఊపుతూ ఉత్సాహ పరిచారు. ప్రతిగా ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి అమితమైన స్పందన కనిపించింది. ఈలలు వేస్తూ, జైసీబీఎన్, పవన్ కల్యాణ్ అంటూ నినాదాలతో విజయోత్సవ సభా ప్రాంగణం మార్మోగింది. అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు రామరాజ్యం లక్ష్యంగానే కూటమి పరిపాలన సాగుతుందని ప్రకటించారు. సభా వేదిక నుంచి ఆటో డ్రైవర్లకు అనుకోని కానుకను ప్రకటించారు. దసరా రోజున ఆటో డ్రైవర్లందరికి ఆర్థిక సాయం కింద రూ.15 వేల రూపాయల్ని అందిస్తామని స్పష్టం చేశారు. ఏటా ఈ మొత్తాన్ని ఆర్థికసాయంగా వారికి అందుతుందని స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ.. "అకుంఠిత దీక్షతో రాష్ట్రం కోసం పనిచేస్తున్నాం. ప్రజలకు న్యాయం చేయాలి.. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలన్నదే నా ఆలోచన పవన్ కల్యాణ్ ఆలోచన.

ప్రజల భవిష్యత్తే మాకు ముఖ్యం. రాష్ట్రానికి మంచి చేయాలనే మా సంకల్పానికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుంది. ప్రదాని నరేంద్ర మోదీ అన్ని విధాలలా అండగా ఉన్నారు.

ఈ సభా వేదికగా ప్రధాని మోదికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మూడు పార్టీల కార్యకర్తలు, నేతలకు ఒకమాట చెపుతున్నా...మీరంతా కాలర్ ఎగరేసుకుని తిరిగేలా పాలన అందిస్తున్నాం. మనం పాలకులం కాదు. సేవకులం ..మనం పెత్తందారులం కాదు.. ప్రజల భవిష్యత్ కోసం పని చేసేవాళ్లం. అహంకారం, అవినీతి, అలసత్వం, అసంతృప్తి అనేది మన దరికి రానివ్వొద్దు. ఏ పొరపాటూ చేయొద్దు. జెండాలు మోసే మూడు పార్టీల కార్యకర్తలకు న్యాయం చేయడం మా బాధ్యత. ఐకమత్యంతో ఉండాలి...కలిసి ఉంటేనే మనకు బలం.

పీ4 కార్యక్రమంలో అంతా భాగస్వాములు అవ్వాలని కోరుతున్నా...సమాజానికి కొంత తిరిగిద్దాం. రామరాజ్యం లాంటి పాలన ఇచ్చే బాధ్యత నాది, పవన్ కళ్యాణ్, మాధవ్ ది.

నా దృష్టిలో సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు...కామన్ మాన్. ఎమ్మెల్యేలు కూడా కామన్ మ్యాన్ లా ఉండాలి. ఎన్నికలకంటే మన పరపతి పెరిగింది.. ఇది శాశ్వతంగా ఉండాలి. లి ఎమ్మెల్యే తప్పు చేసినా.. కార్యకర్త తప్పు చేసినా... అధికారి తప్పు చేసినా... ప్రభుత్వానికే చెడ్డ పేరు. కూటమి పాలనలో సంక్షేమం సూపర్ హిట్..అభివృద్ధి సూపర్ హిట్. కలిసి పోటీ చేశాం. కలిసి గెలిచాం కలిసి పనిచేస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

## సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

గత పాలకులు ఓట్ల కోసమే సంక్షేమం చేశారని.. సంక్షేమం అంటే తాత్కాలిక అవసరం తీర్చడం కాదని సీఎం అన్నారు. ఈ విజయోత్సవ సభకు కారణమైన స్త్రీశక్తికి వందనం, యువత పోరాటాలకు వందనం, అండగా నిలిచిన అన్నదాతకు వందనం, ప్రతి తల్లికీ వందనం, కార్యకర్తల కష్టానికి, త్యాగానికి వందనం అని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై మాట్లాడుతూ" బాధ్యత గల ప్రభుత్వంగా ఇచ్చిన మాటను నెరవేర్చిందని చెప్పడానికే ఇక్కడకు వచ్చాం. నేపాల్ ఆందోళనల్లో 200 మంది తెలుగు వారు చిక్కుకుపోయారు. మంత్రి నారా లోకేష్ ఆర్టీజీఎస్ నుంచి పర్యవేక్షిస్తున్నందున సభకు రాలేకపోయారు. తెలుగువారిని స్వస్థలాలకు తీసుకవచ్చేలా ఆయన బాధ్యత తీసుకున్నారు. అన్ని వర్గాలతో చర్చించి 2024 ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలు తెచ్చాం. 2023, మే నెల 28న రాజమండ్రి మహానాడులో సూపర్ సిక్స్



పథకాలు ప్రకటించాం. అదే సమయంలో కూటమి మేనిఫెస్టోతో ఎన్నికలకు వెళ్లి ప్రజా తీర్పు కోరాం. 2024 ఎన్నికలు చరిత్రను తిరగ రాశాయి. కనీ వినీ ఎరుగని రీతిలో 57 శాతం ఓట్ షేర్, 93 శాతం స్ట్రైక్ రేట్‌తో 164 అసెంబ్లీ సీట్లు గెలిపించారు. 21 లోక్‌సభ సీట్లు గెలుచుకున్నాం. ప్రతి పక్షానికి హోదా లేకుండా చేసిన మీకు అభినందనలు. గత ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి రాష్ట్రాన్ని అగాథంలోకి నెట్టివేసింది. రూ. 10 లక్షల కోట్ల అప్పులు, తప్పులు, పాపాలు, అక్రమాలు, వేధింపులు, దోపిడీలు, దౌర్జన్యాలు, మహిళలపై దురాగతాలు, అవినీతితో అంతటా అశాంతి, అభద్రత కలిగించారు. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలు నిలిపివేశారు. నిరుద్యోగం, గంజాయి, డ్రగ్స్ తెచ్చిపెట్టారు. 15 నెలలుగా అనేక సవాళ్లను అధిగమించి ఒక్కో అడుగు వేస్తూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం. నిర్వీర్యమైన వ్యవస్థలను సరిదిద్ది...మాట ఇచ్చినట్లు అన్ని పథకాలు అమలు చేస్తున్నాం. అందులో భాగంగానే పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలు మార్చే సూపర్ సిక్స్ అమలుచేశాం.అందరి సహకారంతో సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసి మాట నిలబెట్టుకున్నాం. "అని ముఖ్యమంత్రి అన్నారు.

## సూపర్ సిక్స్ – బంపర్ హిట్

'సూపర్ సిక్స్ అంటే హేళన చేశారు. పింఛన్ల పెంపు అంటే అసాధ్యం అన్నారు. పిల్లలందరికీ తల్లికి వందనం అంటే ట్రోల్ చేశారు. మెగా డీఎస్సీ అవ్వదన్నారు... దీపం వెలగదన్నారు... ఫ్రీ బస్సు కదలదన్నారు. ఇవన్నీ నిజం చేశాం. కోట్ల మంది లబ్ది పొందారు. ఏ వ్యక్తి జీవితాన్ని అయినా, ఏ కుటుంబ స్థితిగతులను అయినా మార్చేది చదువు. ప్రతి పేద బిడ్డా చదవాలని 'తల్లికి వందనం' తీసుకువచ్చాం. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా, పరిమితులు లేకుండా అందరికీ రూ. 15 వేలు చొప్పున అందించాం. 67 లక్షల మంది విద్యార్థుల చదువులకు ఒకేసారి రూ.10 వేల కోట్లు ఇచ్చాం. ఇది 10 వేల కోట్ల పథకం కాదు...మీ బిడ్డల బంగారు భవిష్యత్ కు ప్రభుత్వం పెడుతున్న పెట్టుబడి. తల్లుల నమ్మకాన్ని నిలబెట్టాం కాబట్టే 'తల్లికి వందనం' సూపర్ హిట్. నాడు బాబే మీ డ్రైవర్ అన్నాను. చెప్పినట్లుగానే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. నా తెలుగింటి ఆడబిడ్డల సంతోషమే నా సంతోషం. ఉపాధి, వైద్యం, కాలేజీ, ఆలయం... ఎక్కడికైనా నా ఆడబిడ్డలు దర్జాగా వెళ్లి రావొచ్చు. ఇప్పటివరకు 5 కోట్ల మంది ఫ్రీ బస్సు ఎక్కారు. రూ.175 కోట్ల మేర మహిళలకు ఆదా అయ్యింది. మీకు ఆర్థిక వెసులుబాటును, గౌరవాన్ని పెంచేందుకు తెచ్చిందే స్త్రీ శక్తి. ఫ్రీ బస్ జెట్ స్పీడుతో దూసుకెళ్తోంది కాబట్టే 'స్త్రీశక్తి' సూపర్ హిట్ అయ్యింది. రైతు బాగుంటేనే సమాజం బాగుంటుంది. ఎన్డీఏ కూటమికి రైతే రాజు. మనకు అన్నంపెట్టేది అన్నదాత. రైతన్నకు అండగా ఉండేందుకే అన్నదాత సుఖీభవ పథకం తెచ్చాం. కేంద్రంతో కలిసి ఏడాదికి 3 విడతల్లో రూ. 20 వేలు ఇస్తామన్నాం. తొలి విడతగా ఇప్పటికే రూ. 7 వేలు ఇచ్చాం. 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు జమ చేశాం. అనంతపురం రైతాంగానికి నీళ్లు అందాయి. ఏ రైతుకు యూరియా కొరత రానివ్వకుండా నేను బాధ్యత తీసుకుంటాను. కేంద్రం మన అవసరం మేరకు యూరియా



అందిస్తోంది. ఆర్థిక కష్టాలున్నా...అండగా నిలిచాం కాబట్టే అన్నదాత సుఖీభవ సూపర్ హిట్ అయ్యింది. ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం తెచ్చి మహిళల వంటింటి కష్టాలు తీర్చాం. నేడు మళ్లీ దీపం-2 పథకం ద్వారా ఉచితంగా ఏటా 3 సిలిండర్లు ఇస్తున్నాం. ఇప్పటికే రూ.1704 కోట్లు ఖర్చు చేసి... 2.45 కోట్ల ఉచిత సిలిండర్లు మహిళలకు ఇచ్చాం. ప్రతీ ఇంటా వెలుగులు నింపాం కాబట్టే... 'దీపం 2' సూపర్ హిట్ అయ్యింది. 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు ఏడాదిలోనే భర్తీ చేశాం. ఒక్క రూపాయి అవినీతి లేకుండా మెరిట్ ఆధారంగా ఇచ్చాం. యువత అండగా ఉంటే కొండలను బద్దలు కొడతాం. నైపుణ్య శిక్షణ ద్వారా 1 లక్ష మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చాం. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేస్తే.... మనం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. ఇది మన బ్రాండ్. యువత మేలుకోవాలి. మీ భవిష్యత్ ను బంగారు భవిష్యత్ చేసే బాధ్యత ప్రభుత్వానిది. యువత భవితకు భరోసా ఇచ్చాం కాబట్టే...యువగళం సూపర్ హిట్ అయ్యింది. అని సీఎం వ్యాఖ్యానించారు.

## పేదల జీవన ప్రమాణాలు పెంచేలా సంస్కరణలు

నాడు ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి ఇంటి నుంచి ఒకరు ఐటీ ఉద్యోగిని తయారు చేశాం. దీంతో తలసరి ఆదాయం పెరిగి పేదరికం తగ్గింది. ఈసారి ప్రతీ ఇంటికో పారిశ్రామిక వేత్తను చూడాలనేది నా సంకల్పం. లక్ష మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలయ్యేలా ప్రోత్సహిస్తున్నాం. ఈ లక్ష్యం సాధిస్తాం. భారత దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం మనం ఇస్తున్న 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు'. 'పేదల సేవలో' భాగంగా ప్రతీ నెలా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. ఒక్క పింఛన్ల పంపిణీకే ఇప్పటి వరకు సుమారు రూ.45 వేల కోట్లు ఖర్చు చేశాం. పేదవాడి ఆకలి తీర్చాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లు పెట్టాం. వీటి ద్వారా ఇప్పటివరకు 5.60 కోట్ల భోజనాలతో కడుపు నింపాం. పేదలకు రూ. 5 కే భోజనం పెడితే ఇంతకంటే ఆనందం ఏముంది. గత ప్రభుత్వంలో పేదల పొట్ట కొట్టి అన్నా క్యాంటీన్లు మూసేశారు. కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వం. అన్ని వర్గాల ప్రభుత్వం. అందరి జీవితాలు మార్చే ప్రభుత్వం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల జీవితాలను మార్చేలా సంస్కరణలు తెస్తున్నాయి. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కోట్ల మంది పేదల కొనుగోలు శక్తి పెంచుతుంది. పేదలను పైకి తీసుకురావాలని , ఆదాయం పెంచాలని ముందుకొచ్చాం. ఇదే స్ఫూర్తితో యూనివర్సల్ హెల్త్ స్కీం తెచ్చాం. దీంతో పేదల వైద్య ఖర్చులు తగ్గుతాయి. పేదలందరికీ రూ. 25 లక్షల వరకూ ఆరోగ్యశ్రీ కింద ఆర్థిక సాయం చేస్తాం. ప్రతి వ్యక్తి ఆరోగ్యం కాపాడాలనే లక్ష్యంతో కొత్తగా సంజీవని ప్రాజెక్టు తెస్తున్నాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు

## భూమి ఇస్తే మెడికల్ కాలేజీ ఉన్నట్టేనా

రాష్ట్రంలో మెడికల్ కాలేజీ అంటే తెలియని నాయకుడు ఉన్నాడు. భూమి ఇస్తే మెడికల్ కాలేజీ పూర్తికాదు. రాష్ట్రంలో విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇచ్చాం. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు తెచ్చిన ప్రభుత్వం టీడీపీ. రాష్ట్రంలో 17 కాలేజీలు ఉంటే పాడేరులో ఒకటి మాత్రమే మొదలుపెట్టాం. మిగిలిన 16 అలాగే ఉన్నాయి. శంకుస్థాపన చేసి రిబ్బన్ కట్ చేస్తే కాలేజీలు నిర్మించినట్టేనా..అందుకే పీపీపీ విధానం తెచ్చాం. 2026-27 నాటికి 4 కాలేజీలు, 2027-2028 నాటికి 7 కాలేజీలు అందుబాటులోకి వస్తాయి. అసెంబ్లీకి రండి మొత్తం తేలిపోతుంది. టీడీపీకి వెన్నుముక బీసీ సోదరులు. బీసీల అభివృద్ధికి ఎన్డీఏ కట్టుబడి ఉంది. ఎస్సీ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణను ఎవరికీ నష్టం లేకుండా పూర్తి చేశాం. ఎస్టీల జీవన ప్రమాణాలు పెంచుతున్నాం. సామాజిక న్యాయం మా ధ్యేయం. వాట్సాప్ గవర్నెర్స్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు పౌరులకు అందుబాటులోకి తెచ్చాం. డబుల్ ఇంజన్ సర్కార్ తో డబుల్ డిజిట్ గ్రోత్ . కేంద్రంలో, రాష్ట్రంలో మన ప్రభుత్వాలే ఉండటంతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2025-26 లో 10.5 శాతం జీఎస్డీపీ గ్రోత్ రేటు వచ్చింది. ఆల్ ఇండియాలో 8.8 శాతం ఉంటే ఉండగా మనం 10.5 శాతానికి వచ్చాం. అదీ కూటమి ప్రభుత్వ సత్తా" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## రప్పారప్పా అంటే ప్రజలు వారి బెండు తీశారు

"సంక్షేమంలో కూటమి దూకుడుతో వైసీపీ ఉనికి కోల్పోతోంది. అందుకే ఫేక్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయాలి చూస్తోంది. ప్రభుత్వ కార్యక్రమాలకు అడ్డుతగులుతోంది. అసెంబ్లీకి రాకుండా పార్టీ ఆఫీసులు మూసుకుని....సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. సిద్ధం సిద్ధం అని ఎగిరిపడిన వాళ్లను, అసెంబ్లీలో చర్చకు సిద్ధమా అంటే... కిక్కురుమనడం లేదు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వాళ్లు ప్రతిపక్ష హోదా కావాలంటున్నారు. ప్రతిపక్షహోదా, ముఖ్యమంత్రి పదవి ప్రజలిచ్చేవి అని వారికి తెలియదా . ప్రజలందరూ జగన్ రెడ్డికి క్లాస్ తీసుకోవాలి. శాసన సభకు రాకుండా రప్పా రప్పా అని రంకెలు వేస్తున్నారు. ఇక్కడుంది సీబీఎన్, పవన్ కల్యాణ్. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ఆడబిడ్డలను అవమానిస్తే ఖబడ్దార్. అవమానిస్తే 5 నిమిషాల్లో పోలీసులు మీ చొక్కాలు పట్టుకుంటారు. ఆడబిడ్డలను అవమానించేవాళ్లను శిక్షించొద్దా? వీళ్ల తీరు మారలేదు కాబట్టే పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో బెండు తీశారు. ప్రజా స్వామ్యంలో హింసారాజకీయాలు చెల్లవు. వైసీపీ నాయకుడిది ధృతరాష్ట్ర కౌగలి. ఎవరైనా పొరపాటున ఫేక్ మాటలు నమ్మి దగ్గరికి వెళితే ధృతరాష్ట్ర కౌగిలికి బలి అవుతారు. చాలా జాగ్రత్తగా ఉండాలని చెపుతున్నా" అని ముఖ్యమంత్రి అన్నారు.

## సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్

హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ ప్రాజెక్టులు తెలుగు దేశం హయంలో వచ్చినవే. సీమ పల్లెల్లో ఫ్యాక్షన్ అంతం చేసినా...నీళ్లు తెచ్చినా ఆ ఘనత మనదే. సీమలో అన్ని చెరువుల్లోకి నీరు వస్తోంది. భవిష్యత్ లో 52 సీట్లు మనమే గెలవ బోతున్నాం. 15 నెలల పాలనతో సీమలో కూటమి మరింత బలపడింది. సాగునీటి ప్రాజెక్టులతో ఎడారి నేలకు జీవం పోశాం. కియా కార్ల పరిశ్రమ తెచ్చాం. అనంతను దేశంలో బ్రాండ్ చేశాం. నేడు మళ్లీ సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ అమలు చేస్తున్నాం. రూ. 3850 కోట్లతో హంద్రీ నీవా ద్వారా కృష్ణమ్మను కుప్పం వరకు తీసుకువెళ్లాం. 5 ఏళ్లు వాళ్లు చేయలేని పనిని 100 రోజుల్లో చేశాం. మనం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు నేటి ఆధునిక దేవాలయాలు. సమర్థ నీటి నిర్వహణతో సీమకు జలకళ తెచ్చాం. దీన్ని శాశ్వతం చేస్తాం. ఎవరు అడ్డుపడినా సీమ అభివృద్ధి ఆగదు. సూపర్ సిక్స్ సభ సూపర్ హిట్ చేసిన అనంతపురం జిల్లాకు ధన్యవాదాలు. జీడిపల్లి, భైరవానితిప్ప ఎత్తిపోతల పథకం, జీడిపల్లి, పేరూర ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెడతాం. ఉరవకొండ, కల్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు నీరిచ్చేలా హంద్రీనీవా 36 ఏబీసీ ప్యాకేజీలపై దృష్టి పెడతాం. మడకశిర బ్రాంచ్ కెనాల్ ఆధునీకరణపై దృష్టి పెడతాం" అని ముఖ్యమంత్రి తెలిపారు.

# భారత్‌లో 100 మంది ఉద్యోగులను తొలగించిన ఒరాకిల్

టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా సహా పలు కంపెనీలు పెద్ద ఎత్తున లేఆఫ్‌లు ప్రకటించాయి. ఇందులో భాగంగా ఒరాకిల్ కూడా భారత్‌లో ఉద్యోగులను తొలగించింది. పునర్నిర్మాణంలో భాగంగా కంపెనీ భారత్‌లోని 100 మందికి పైగా ఉద్యోగులకు లేఆఫ్‌కు సంబంధించి లేఖలు పంపినట్టు సమాచారం. ఈ తొలగింపులు క్లౌడ్ విభాగంతో పాటు అన్ని విభాగాల్లోని ఉద్యోగులపై ప్రభావం చూపాయి. సంస్థాగత మార్పులలో భాగంగా ఈ తొలగింపు నిర్ణయం తీసుకునాం. తొలగించిన ఉద్యోగులకు 15 రోజుల జీతంతో పాటు ఏడాది వరకు వైద్య బీమా కవరేజీ అందిస్తామని కంపెనీ లేఖలో పేర్కొంది. ఈ లేఆఫ్‌లో 15-20 ఏళ్ల అనుభవం ఉన్న ఉద్యోగులు కూడా ఉండటం గమనార్హం. కంపెనీ నిర్ణయాన్ని కొందరు ఉద్యోగులు ఆకస్మిక నిర్ణయమని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఏఐ వినియోగం పెరగడం, కంపెనీ ఖర్చులను తగ్గించుకునే ప్రయత్నాల్లో ఉండటం లాంటి మార్పుల కారణంగా ఈ నిర్ణయం తీసుకుందని కొందరు ఉద్యోగులు పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు(ఏఐ), సామర్థ్యాన్ని పెంచుతున్నందున ఒరాకిల్ ప్రపంచవ్యాప్తంగా 3,000 మందికి పైగా సిబ్బందిని తొలగించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం భారత్‌లో కంపెనీకి 30 వేల మంది ఉద్యోగులున్నారు.

# వారంలో మూడు రోజులు ఆఫీసుకు రావాల్సిందే..

వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలుకుతూ ఐటీ కంపెనీలు ఉద్యోగులను కార్యాలయాలకు రప్పించే పనిలో పడ్డాయి. తాజాగా అందులో టెక్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ కూడా చేరింది. ఉద్యోగులు వచ్చే ఏడాది నుంచి వారంలో కనీసం మూడు రోజులైనా ఆఫీసుకి రావాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ మేరకు బ్లాగ్‌లో ఓ పోస్టు పెట్టింది. ఈ విధానాన్ని మూడు దశల్లో అమలుచేయనున్నట్లు మైక్రోసాఫ్ట్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ అమీ కోల్‌మాన్ బ్లాగ్‌లో పేర్కొన్నారు. తొలుత వాషింగ్టన్, రెడ్‌మండ్ కంపెనీ ప్రధాన కార్యాలయంలోని ఉద్యోగులతో దీన్ని మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్యాలయాల్లో ఇదే విధానం అమలవుతుందని వెల్లడించారు. కంపెనీ ప్రధాన కార్యాలయం నుంచి 50 మైళ్ల దూరంలో నివసించే ఉద్యోగులకు 2026 ఫిబ్రవరి చివరి నుంచి ఈ విధానం అమలుకానున్నట్లు వివరించారు. ఈ క్రమంలో అమెరికాలోని మిగిలిన ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు కార్యాలయాలకు వచ్చే విషయానికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. మహమ్మారి సమయంలో మొదలైన వర్క్ ఫ్రం హోమ్ కల్చర్ నుంచి దాదాపు అన్ని కంపెనీలు బయటకు వస్తున్నాయి. తమ ఉద్యోగుల్ని తిరిగి ఆఫీసులకు రప్పించేందుకు ఐటీ సంస్థలు అనేక చర్యలు చేపడుతున్నాయి. హెచ్‌సీఎల్, అమెజాన్, ఇన్ఫోసిస్, టీసీఎస్‌వంటి కంపెనీలు ఇప్పటికే ఉద్యోగులను ఆఫీసుకు వచ్చి పనిచేసేలా ప్రోత్సహిస్తున్నాయి.oo

# టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడం మరింత బాధ్యతను పెంచింది

-మొదటిపేజీ తరువాయి



సి. హెచ్. వెంకయ్య చౌదరి ఈవోకు శ్రీవారి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.

అనంతరం ఈవో ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాన్నారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.

మొదటిసారి మే 2017 నుంచి అక్టోబర్ 2020 వరకు %-% మూడు సంవత్సరాలు నాలుగు నెలలు సేవలందించే అవకాశం వచ్చిందని చెప్పారు. గత సంవత్సరం నుండి లడ్డు, అన్నప్రసాదాల క్వాలిటీ మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి సేవల నాణ్యతను పెంచేందుకు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. నిన్న ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. దేవాలయ పవిత్రతను కాపాడేందుకు, సాధారణ భక్తులకు న్యాయం చేసేందుకు టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెడతామని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లో కూడా వెంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. టీటీడీ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో రాత్రింబవళ్లు కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు. శ్రీవారి సేవకుల సేవలు మరింత విస్తరించే దిశగా ఆలోచన చేస్తున్నామనీ, ప్రపంచమంతా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టీటీడీ సేవలు మెరుగుపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, శ్రీమతి ప్రశాంతి, సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. టీటీడీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈవో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడును టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవోను చైర్మన్ శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శభాను ప్రకాష్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

టీటీడీ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపిన పూర్వపు ఈవో

టీటీడీ ఈవోగా పని చేసి బదిలీపై వెళ్లిన టీటీడీ పూర్వపు ఈవో జె.శ్యామలరావు తనకు విధి నిర్వహణలో సహకరించిన టీటీడీ అధికారులు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 14 నెలల కాలంలో తిరుమలలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. వచ్చే 25 ఏళ్ల పాటు స్వామివారి అన్న ప్రసాదం, లడ్డూ ప్రసాదం నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# సూపర్ సిక్స్ విజయోత్సవ సభ సూపర్ సక్సెస్

-మొదటిపేజీ తరువాయి

15 మంది అదనపు ఎస్పీలు, 66 మంది డీఎస్పీలు, 200 మంది సీఐలు, 430 మంది ఎస్సైలు, 630 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 2950 మంది కానిస్టేబుళ్లు, 280 మంది మహిళా పోలీసులు, 420 మంది హోంగార్డులు, 360 మంది ఏఆర్ సిబ్బంది, 500 మంది ప్రోటోకాల్ సిబ్బంది, 14 స్పెషల్ పార్టీ పోలీ సులను బందోబస్తులో పాల్గొంటారు. విజయోత్సవ సభకు సంబంధించి భద్రతాచర్యల్లో భాగంగా 55 డ్రోన్లు, 400 సీసీ కెమెరాలను వినియోగించనున్నారు. సభాస్థలి, హెలి ప్యాడ్, ప్రముఖులు పర్యటించే రహదారులు, పార్కింగ్ స్థలాలు.. ఇలా పలు చోట్ల డ్రోన్లు ఎగురవేయనున్నారు. సభ పూర్తిగా కవరయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

# నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువాళ్లను సురక్షితంగా రప్పిస్తాం



-మొదటిపేజీ తరువాయి

నిరంతరం పర్యవేక్షించారు. మంత్రులు, అధికారుల సమన్వయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. ఇప్పటివరకు ఉన్న సమాచారం మేరకు సుమారు మూడు వందల మందికి పైగా ఆంధ్రప్రదేశ్ నివాసితులు నేపాల్‌లో అనేక ప్రదేశాలలో చిక్కుకున్నారన్న సమాచారం ఉందని తెలిపారు. చైనా సరిహద్దుకు సమీపంలోని పింగల్‌స్థాన్‌లో 90 మంది, పశుపతిలో 55 మంది, బఫల్‌లో 27 మంది, సిమికోట్‌లో 12 మంది ఉన్నట్లు తెలిసిందన్నారు. పరిస్థితులు అనుకూలించిన తర్వాత వారిని స్వస్థలాలకు తరలించేందుకు వీలుగా వారి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరిస్తున్నామని ఆయన అన్నారు. ప్రతి రెండు గంటలకు రియల్ టైమ్ అప్డేట్ తో తాము సమాచారాన్ని తీసుకుంటున్నామని తెలిపారు. అక్కడ చిక్కుకున్న వారందరూ "దయచేసి ఇంట్లోనే ఉండాలని, ఫోన్ బ్యాటరీలను జాగ్రత్తగా చూసుకోని ఫోన్ కాల్ కు అందుబాటులో ఉండాలని సూచించామని అన్నారు. వారి కుటుంబాలు సమాచారం పొందడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ 9818395787 ప్రారంభించబడిందని, ఆ్క భవన్ నుంచి వివరాలను సేకరించి పౌరులను ఎప్పటికప్పుడు సంప్రదిస్తూనే ఉన్నామని తెలిపారు.

# రేషన్ ముసుగులో కోట్ల రూపాయల అవినీతిపై ఎమ్మెల్యే స్పందించాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్

- రేషన్ దందా.. కోట్ల రూపాయల గోల్‌మాల్
- రేషన్ వాహనాలు రద్దు - ప్రజలు ఇబ్బందులు
- పేదల పౌష్టికాహారం కోసం ప్రభుత్వం ఇచ్చే బియ్యం బ్లాక్‌లోకి
- 18 రూపాయలకు పేదల బియ్యం కొనిపెట్టే దందా
- బినామీల చేతుల్లోకి బియ్యం-బ్లాక్ మార్కెట్ దారిలో
- 60 ఏళ్లు పైబడిన వారికి కూడా సరఫరాలో లోపాలు
- ప్రజల నిధులు అవినీతి బాటలో






**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 10:** రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం ఇప్పుడు బ్లాక్ మార్కెట్‌లోకి వెళ్ళిపోతోంది. జగన్ మోహన్ రెడ్డి హయాంలో వృద్ధులు, కూలీలు, పనిచేసే వారికి ఇబ్బంది లేకుండా ఇంటింటికీ రేషన్ వాహనాల ద్వారా సరఫరా చేసిన బియ్యం... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేశారు. దీంతో చాలా మంది రేషన్ తీసుకోలేకపోతున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని వీరు బినామీల ద్వారా పేదలకున్న హక్కైన బియ్యాన్ని కిలోకు 18 రూపాయలకు కొనిపెట్టి, మార్కెట్‌లో ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. కోట్ల రూపాయల గోల్‌మాల్ జరుగుతుంటే, స్థానిక ఎమ్మెల్యేకు తెలియకపోవడం సాధ్యమేనా? లేక ఆయనకి ఇందులో ముడుపులు అందుతున్నాయా? అనే ప్రశ్నలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం ఎమ్మెల్యే దృష్టికి రాకుండా జరగదని, ఆయన ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ప్రజా సొమ్ము దోచుకుంటున్న ఈ అవినీతి పై వెంటనే స్పందించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో అనపర్తి మండల వైసీపీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, సత్తి సూరారెడ్డి, సత్తి కనకారెడ్డి, కొండేటి భీమేష్ తదితరులు ఉన్నారు.

# జిఎస్టి తగ్గింపుతో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల సంబరాలు.

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 10:** దేశ వ్యాప్తంగా జిఎస్టి తగ్గింపుతో హర్షం వ్యక్తం చేస్తూ అనపర్తిలో ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ,ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి. GST లో వినూత్నమైన సంస్కరణ" తీసుకువచ్చిన సందర్భంగా బాణా సంచా కాల్పులతో, కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి, కూటమి నాయకులు. అనంతరం అనపర్తి దేవి చౌక్ సెంటర్ నుండి మహాత్మా గాంధీ బొమ్మ సెంటర్ వరకు "థాంక్యూ మోడీ జీ" నినాదంతో కృతజ్ఞత ర్యాలీ, గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించి,అనపర్తి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ, అనపర్తి వర్తకులు ఆధ్వర్యంలో »»GST లో వినూత్నమైన సంస్కరణ" తీసుకువచ్చిన పట్ల హర్షం




వ్యక్తం చేస్తూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ బిజెపి నాయకులు,కూటమి నాయకులు,



కార్యకర్తలు, తెలుగు మహిళలు, వర్తకులు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం బిజెపి నాయకులు,అనపర్తి మండలం కూటమి నాయకులు, తెలుగు మహిళలు, వర్తకుల పాల్గొన్నారు.

## అనంతలో ఐసీడీఎస్ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి అపూర్వ స్వాగతం



**అనంతపురం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి అపూర్వ స్వాగతం లభించింది. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సూపర్ సిక్స్-సూపర్ హిట్ రాష్ట్ర స్థాయి విజయోత్సవ సభ కోసం అనంతపురానికి మంగళవారం రాత్రి విచ్చేసిన ఐసీడీఎస్ మంత్రి సంధ్యారాణికి ఆ శాఖ ఉద్యోగులు అపూర్వ స్వాగతం పలికారు. ఐసీడీఎస్ పీడీ కార్యాలయ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్(ఈఓ) ఖాజీ రఫీమున్నీసా, సఖి మేనేజర్ శాంతామణి, డీసీసీ కాన్సిలర్లు నర్మద, ఉమా, శిశుగృహ మేనేజర్ దీప్తి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

## సూపర్ సిక్స్, సూపర్ హిట్



**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 10:** అనంతపురంలో బుధవారం టీడీపీ నిర్వహించిన సూపర్ సిక్స్, సూపర్ హిట్ కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివెన్ మాధవ్, మంత్రులు ఎమ్మెల్యేలు హాజరవుతున్న సందర్భంగా రాప్తాడు టీడీపీ నాయకులు 70 బస్సులు, ద్విచక్ర వాహనాలు, కార్లలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ ఆధ్వర్యంలో.. కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, మరూరు గోపాల్, పుల్లలరేవు సాయి, సాకే జయరాముడు, సర్పంచులు సాకే తిరుపాలు, శీనయ్య, ఉజ్జినప్ప, బాబయ్య, ఎంపీటీసీలు జాఫర్, రవి, నాయకులు ఎర్రగుంట నారాయణస్వామి, గంగలకుంట కిష్ట, రమణ, ప్రసన్నాయపల్లి శీనా, సీసీ రాము, సోమర నారాయణస్వామి, తెలుగు యువత రాజశేఖర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, డీలర్ల ఆధ్వర్యంలో 20వేల మంది టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు వెళ్లారు. టిడిపి ప్రభుత్వం తోనే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు

## నేపాల్‌లో రాష్ట్ర ప్రజల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, సెప్టెంబర్ 10:** నేపాల్‌లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అక్కడ నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం పలు చర్యలను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ప్రజల భద్రత, సంక్షేమం కోసం జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి సమయానుకూల సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అత్యవసర సెల్ త్వరితగతిన సంప్రదించి అవసరమైన సహాయం, మద్దతు అందించేందుకు, దయచేసి మీ వివరాలను క్రింది లింక్ ద్వారా పంచుకోవలసిందిగా ఆయన ప్రజలను కోరారు. https://forms.gle/qbpt6FsvcyVQMfg అలాగే, నేపాల్‌లో చిక్కుకున్న వారు భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను కూడా సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఈమెయిల్ ఐడీని అందుబాటులో ఉంచారు:

## టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన పూర్వపు ఈఓ శ్యామలరావు



**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 10:** ఈఓ గా పదవీకాలంలో తనకు సహకరించిన చైర్మన్ కు ధన్యవాదాలు తెలిపిన శ్యామలరావు శ్యామలరావును శాలువాతో సత్కరించి శ్రీవారి ప్రతిమను జ్ఞాపికగా అందజేసిన చైర్మన్

## లక్ష్మి గణపతి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 10:** బిక్కవోలు మండలం రంగాపురంలో శ్రీ వర సిద్ధి వినాయక ఆలయంలో పంచామృత అభిషేకం%ు% శ్రీ లక్ష్మి గణపతి హెూమం సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల, రంగాపురం గ్రామం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పర్యవేక్షణ



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 10 :**అనంతపురం జిల్లాలో గతంలో ఎన్నడూ జరిగిన విధంగా అనంతపురం నగరంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ నిర్వహించింది చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా పాల్గొన్నారు ఈ పర్యటన లో ఎటువంటి ఇబ్బంది లేకుండా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ లోపాలు లేకుండా చంద్రబాబు నిర్వహించిన సభను సక్సెస్ కావడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో ప్రజల సమీకరణ మరియు బస్సుల ట్రాకింగ్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పర్యవేక్షించారు. డిఆర్డిఏ, డ్వామా శాఖల అధికారులు, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందితో ప్రత్యేక టీంలను ఏర్పాటుచేసి ఆయా నియోజకవర్గాలు, మండలాల నుంచి ప్రజల రాక, కార్యక్రమం వద్ద జాగ్రత్తగా ప్రజలను దింపడం, మధ్యాహ్నానికి చేరుకోవడం, తిరిగి ఎప్పటికి వారి స్వస్థలాలకు చేరుకోవడం అనే వివరాలను పర్యవేక్షించడం జరిగింది. జాగ్రత్తగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు.లి

ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ.మలోల, జెడ్పి సీఈవో శివశంకర్, డ్వామా పీడీ సలీం బాషా, డిఆర్డీఏ పిడి శైలజ, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శభాష్ పరిటాల శ్రీరామ్

- సభకు తరలివచ్చిన జనాలకు పండ్లు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్లు పంపిణీ
- 2రోజులపాటు శ్రమించిన పరిటాల శ్రీరామ్ టీం
- లక్షన్నర మందికి సొంత ఖర్చులతో పంపిణీ





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 10:** అనంతపురం జిల్లా చరిత్రలో గతంలో ఎన్నడు లేని విధంగా అనంతపురం నగరంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసింది సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ పేరుతో లక్షలాదిమంది పార్టీ శ్రేణులను తరలించింది కానీ అందుకు కార్యకర్తలకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్దగా ఆసక్తి చూపలేదు కేవలం సభకు జనంని తీసుకొచ్చారు అంతటితో తమ పని అయిపోయింది అనుకున్నారు కానీ పరిటాల శ్రీరామ్ ప్రత్యేక చొరవ తీసుకోవడంలో పరిటాల కుటుంబం తీసుకున్న చొరవ అభినందనీయమని తెలుగుదేశం శ్రేణులు అభినందించారు పరిటాల శ్రీరామ్ పరిటాల సునీత ఇతర కుటుంబ సభ్యులు తమ సొంత నిధులతో కార్యకర్తలకు సభకు వచ్చిన ప్రజలకు తమ వంతు సహాయంగా అనేక చర్యలు తీసుకోవడం పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పరిటాల కుటుంబాన్ని పరిటాల శ్రీరామ్ని అభినందించారు

అనంతపురం వేదికగా జరుగుతున్న సూపర్ సిక్స్-సూపర్ హిట్ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ చొరవ చూపారు. ఎండ వేడిమి ఎక్కువ గా ఉన్న నేపథ్యంలో జనం ఇబ్బంది పడకుండా తగిన సాయం అందించేలా ఏర్పాట్లు చేశారు. సభకు భారీగా తరలివస్తున్న జనం కోసం పరిటాల కుటుంబం తరపున లక్ష యాభై వేల మందికి సరిపడేలా 4రకాల పండ్లు, వాటర్ బాటిళ్లు, బిస్కట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. తన సొంత ఖర్చులతో వీటిని శ్రీరామ్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు శ్రీరామ్ టీం శ్రమించి వీటిని ప్యాక్ చేశారు. సభా వేదిక చుట్టుపక్కల ప్రాంతంలో వాహనాల పార్కింగ్ వద్ద 15 బృందాలను ఏర్పాటు చేసి వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు శ్రీరామ్ చొరవను ప్రత్యేకంగా అభినందించారు.....

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ సక్సెస్

- సభ అనుకున్న దానికన్నా ఎక్కువగా జనం వచ్చారు
- సభా వేదిక నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన దగ్గుపాటి

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 10:** సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ద్వారా అనంతపురం పేరు దేశవ్యాప్తంగా మారు మ్రోగిందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా కలిశారు. అనంతపురం నగరానికి ప్రత్యేక హెలికాప్టర్ లో వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సభ వేదికపై చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ లను సత్కరించారు. వేదికపై ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మాత్రమే దక్కుతుందని అన్నారు. అనంతపురం శాసనసభ్యుడిగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... తొలి విజయోత్సవ సభను.. ఇక్కడ నిర్వహించే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభకు జనం తరలి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్-2 నాటికి నగరంలో డంపింగ్ యార్డ్ సమస్యకు ముగింపు పలుకుతామని స్పష్టం చేశారు. సభ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సభకు తాము అనుకున్న దానికన్నా ఎక్కువ స్థాయిలో జనం





తరలివచ్చారని అన్నారు. సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసిపోవడం వల్ల చాలామంది బయటే ఉండిపోయారన్నారు. కొన్నిచోట్ల ట్రాఫిక్ లోనే జనం ఉండి పోవాల్సి వచ్చిందన్నారు. ఈ స్థాయిలో సభ జరుగుతుందని ఊహించలేదన్నారు. ఇంత పెద్ద ఎత్తున జనం తరలివచ్చి అర్బన్ నియోజకవర్గంలో సభను విజయవంతం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు చెబుతున్నట్లు దగ్గుపాటి తెలిపారు. సభ గ్రాండ్ సక్సెస్ కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రత్యేకంగా అభినందించారు.

# శిల్ప సేవా సమితి సేవలను రాజకీయంగా అడ్డుకోవడం సరికాదు... అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా...

## – మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

**అంకుశం న్యూస్ నంద్యాల్ సెప్టెంబర్ 10:** నంద్యాల నియోజకవర్గం లో కుటుంబం దశాబ్దానికి పైగా శిల్ప సేవా సమితి ద్వారా శిల్పా మినరల్ వాటర్, శిల్ప సహకార్ సూపర్ మార్కెట్, శిల్ప మహిళా సహకార బ్యాంక్ , శిల్పా స్కిల్ డెవలప్మెంట్ వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండడం తెలిసిందే. ఐతే నాటి నుండి నేటి వరకు వివిధ పార్టీల ప్రభుత్వాలు అధికారం లో ఉన్నా శిల్పా సేవా సమితి కార్యక్రమాలను అడ్డుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి శిల్పా సేవా సమితి కార్యక్రమాలను నిలిపి వేయాలని, ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తూ కేవలం రాజకీయ దురుద్దేశంతో కక్ష సాధింపు చర్యలకు మంత్రి ఫరూక్ పాల్పడుతున్నారని, రాజకీయంగా శిల్పా సేవా సమితి కార్యక్రమాలను రాజకీయంగా అడ్డుకోవడం సరికాదని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శిల్పా మహిళా సహాకర్ బ్యాంక్ ద్వారా 138 మంది పేదింటి అక్కా చెల్లెమ్మలకు 21లక్షల 84వేల రూపాయల విలువగల చెక్కులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... శిల్ప కుటుంబాన్ని రాజకీయంగా అడ్డుకోవాలని ఉంటే రాజకీయంగానే అడ్డుకోవాలి కానీ, శిల్పా సేవా సమితి ద్వారా ప్రజలకు





చేస్తున్న నిస్వార్థపూరిత సేవలను అడ్డుకోవడం సరికాదని అది రాజకీయం కాదని, వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. నంద్యాల పట్టణంలో మంత్రి ఫరూక్ మాదిరి స్థలాలు ఆస్తులు లేవని, కాబట్టే ప్రభుత్వానికి సంబంధించిన మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ లలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి బాడుగలు చెల్లిస్తూ సేవలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అయితే గతంలో ఉన్న ప్రభుత్వాలు, నాటి ప్రజా ప్రతినిధులు తమ సేవలను ఎన్నడు అడ్డుకోలేదని, నేడు మంత్రి ఫరూక్ కక్షపూరితంగా రాజకీయ దురుద్దేశంతో శిల్పా సేవా సమితి ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాల అడ్డుకుంటున్నారని అన్నారు. ఇందులో భాగంగా ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో వైఎస్ఆర్ కళ్యాణమండపం ఖాళీ చేయించాలని, శిల్ప మహిళా సహకార బ్యాంక్, శిల్ప సహకార సూపర్ మార్కెట్ లను ఖాళీ చేయమని ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తీసుకు వస్తున్నారని చెప్పారు. తాము ప్రజలకు సేవలు అందించడానికి మాత్రమే ఈ కార్యక్రమాలను చేస్తున్నామని, ఇందులో ఎటువంటి లాభాపేక్ష లేదని స్పష్టం చేశారు. దేవుని మరియు ప్రజల ఆశీర్వాదాలు శిల్పా కుటుంబం పై ఉన్నంతకాలం నంద్యాల ప్రజలకు తాము సేవలను అందిస్తామని తెలిపారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న ఈ సేవా కార్యక్రమాలను అడ్డుకొని నిలిపివేయడం ద్వారా శిల్ప కుటుంబానికి ఎటువంటి నష్టం రాదని, లేదని, కేవలం పేద ప్రజలకు మాత్రమే నష్టం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శిల్ప మహిళా సహకార బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరి లీల సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# టిటిడి ఉన్నతాధికారులకు దశ దిశ నిర్దేశించిన నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్

– బ్రహ్మోత్సవాలకు గడువు లోపు ఏర్పాట్లు పూర్తి చేయాలి

– సమిష్టిగా పనిచేసి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందిద్దాం

**అంకుశం ప్రతినిధి తిరుమల సెప్టెంబర్ 10:** కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మరింత సేవా దృక్పథంతో, మరింత బాధ్యతగా సేవలు అందించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ సింఘాల్ ఉన్నతాధికారులకు దశ దిశ నిర్దేశించారు. తిరుమల శ్రీ అన్నమయ్య భవన్ లోని సమావేశ మందిరంలో బుధవారం ఉన్నతాధికారులతో పరిచయ కార్యక్రమం మరియు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ, శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు కేవలం 2 వారాలు మాత్రమే ఉన్నాయని, గడువు లోపుగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు శ్రీవారి సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడుకుంటూ, భక్తులకు ఇంకా ఎలాంటి మెరుగైన సేవలు అందించాలో ముఖ్యమంత్రిగారు సూచించారన్నారు. అదేవిదంగా, టిటిడి చైర్మెన్ వచ్చే ఫీడ్ బ్యాక్, బోర్డు మెంబర్స్, డయల్ యువర్ ఈవో, ఐవిఆర్ఎస్, వాట్సాప్ ద్వారా అభిప్రాయ సేకరణ, సర్వే తదితర మార్గాల ద్వారా ఎప్పటికప్పుడు భక్తులను అభిప్రాయ సేకరణ తీసుకుని ఇంకా మెరుగైన సేవలను అందించే అంశంపై దృష్టి పెట్టాలని కోరారు. అదేవిధంగా, వీలైనంత వరకు ఆధునిక టెక్నాలజీ సాయంతో మరింత





మెరుగైన సేవలు అందించే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. టిటిడిలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. ఉదయం కాలినడకన తిరుమల వస్తుంటే చాలా మంది భక్తులు టిటిడిలో అందుతున్న సేవలపై సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. అలాగే, భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు చాలా రుచికరంగా, నాణ్యంగా ఉన్నట్లు భక్తులు చెప్పారన్నారు. తక్షణం చేపట్టే అభివృద్ధి పనులు, దీర్ఘకాలికంగా చేపట్టనున్న పనులపై కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. భక్తులకు అందించే సేవలతోపాటు, విధానపరమైన నిర్ణయాలలో టిటిడి ఉన్నతాధికారులు, ఉద్యోగులు సమిష్టిగా నిర్ణయం తీసుకుని భక్తులకు వేగంగా, నాణ్యంగా సేవలు అందిద్దామన్నారు.

ఈ సందర్భంగా అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, తిరుమలలో వసతి, అన్నప్రసాదాలు, డొనేషన్ తదితర శాఖలలో విధానపరమైన వ్యవస్థలను తీసుకువచ్చామని, దశల వారీగా టిటిడిలోని అన్ని శాఖలలో ఇదే విధానాన్ని తీసుకువచ్చి వ్యవస్థలను పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు టిటిడి ఈవోకు నివేదించారు. టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం మాట్లాడుతూ, స్థానిక ఆలయాలలో మరింతగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. హింధూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా సనాతన ధర్మ ప్రచారాన్ని విస్తృతం చేసేందుకు పలు కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. టిటిడి స్థానిక ఆలయాలను 14 జోన్ లుగా విభజించి, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కార్యాచరణ చేపట్టామన్నారు. టిటిడి సివిఎస్వో మురళీకృష్ణ మాట్లాడుతూ, అలిపిరి టోల్ గేట్ వద్ద ఆధునికరించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులు మోసాలకు గురికాకుండా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని, అదే సమయంలో సైబర్ ల్యాబ్ ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. మొదటగా ఉన్నతాధికారులు అందరూ తమ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను టిటిడి ఈవోకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడిలోని పలు శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సభ సక్సెస్ భయంతో జగన్ రెడ్డి వక్రప్రచారం"

– "జగన్ రెడ్డి పిచ్చి వక్రభాష్యం... ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు!"

– మంత్రి సత్యకుమార్ యాదవ్

**అంకుశం ప్రతినిధి అనంతపురం, సెప్టెంబర్ 10 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ బుధవారం అనంతపురంలో జరగనున్న కూటమి ప్రభుత్వ 'సూపర్ సిక్స్ – సూపర్ హిట్' సభ విజయాన్ని అడ్డుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారని, ఈ ప్రయత్నం పూర్తిగా ప్రజల దృష్టిని మరల్చే కుట్రలో భాగమని ధ్రువీకరించారు. కూటమి ప్రభుత్వం అధిక స్థాయిలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తుండటంతో వెన్నులో వణుకు పుట్టిన జగన్ రెడ్డి, అసత్యాలు, విషప్రచారం, వక్రభాష్యాలకు దిగజారారని మంత్రి తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా, పిపిపి విధానంలో వైద్య కళాశాలల నిర్మాణం మరియు హైబ్రిడ్ విధానంలో అందరికీ ఆరోగ్య బీమా పథకంపై జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా తప్పుదోవ పట్టించేవని మంత్రి సత్యకుమార్ ఖండించారు. "తన పాలనలో చేసిన నిర్వాకాల






ఫలితంగా నేడు కూటమి ప్రభుత్వం పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలల నిర్మాణానికి వెళ్ళాల్సి వచ్చింది. నాలుగేళ్లపాటు కేవలం రూ.1,450 కోట్లు మాత్రమే ఖర్చు చేసిన జగన్ రెడ్డి, మిగిలిన రూ.7,000 కోట్ల ఖర్చును 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే పూర్తి చేయాలని విమర్శించడం, 'తనకో నీతి, ఇతరులకో వేరొకటి' అన్నట్లుగా ఉందని" మంత్రి ఎద్దేవా చేశారు.

మాజీ ముఖ్యమంత్రి నిర్వాకం వల్లే 2024-25 విద్యా సంవత్సరానికి పాడేరు వైద్య కళాశాలలో 100 ఎంబీబీఎస్ సీట్లు కోల్పోయిన దుస్థితి ఏర్పడిందని సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 2023-24లో మౌలిక సదుపాయాల లేమి కారణంగా జాతీయ వైద్య సంఘం (NMC) పూర్తి స్థాయి ప్రవేశాలకు అనుమతి ఇవ్వలేకపోయిందని, దీని బాధ్యత పూర్తిగా జగన్ రెడ్డిదేనని స్పష్టం చేశారు. అంతేకాక, పులివెందుల, మార్కాపురం, మదనపల్లి, ఆదోని వైద్య కళాశాలల నిర్మాణంలో జగన్ రెడ్డి తీవ్రమైన వివక్ష చూపారని మంత్రి మండిపడ్డారు. పులివెందుల కళాశాల కోసం ఖర్చు అంచనాలో 84% వ్యయం చేస్తూ, మిగతా మూడు కళాశాలలకు కేవలం 15-17% మాత్రమే కేటాయించడం వల్ల ఆ ప్రాంతాల ప్రజలు నష్టపోయారని ఆయన తెలిపారు. హైబ్రిడ్ ఆరోగ్య బీమా పథకంపై కూడా జగన్ రెడ్డి చేసిన వక్రభాష్యాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు.

## దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'కు సన్నాహాలు.. ఈసీ కీలక భేటీ




**ఇంటర్నెట్‌డెస్క్:** బిహార్‌లో ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో దీన్ని దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం సిద్ధమయ్యింది. అందులోభాగంగా బుధవారం రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులతో సమావేశం జరపనుంది. ఈ సమావేశంలో ఎస్ఐఆర్‌పై సీనియర్ అధికారులు ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బిహార్‌లో ఈ విధానం అమలు విషయాలను ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి పంచుకోనున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సీఈవోలతో ఇది మూడో సమావేశం. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఏడాది చివర్లోనే ఈసీ ఈ ప్రక్రియ ప్రారంభించే సూచనలు కన్పిస్తున్నాయి.

అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. ఇలాంటి సర్వేను 20ఏళ్ల క్రితం చివరిసారిగా చేశారు. అప్పటినుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతున్నారు. బిహార్‌లో ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఈసీ ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛందసంస్థ సుప్రీంకోర్టు ను ఆశ్రయించగా.. అక్కడ ఈసీ చర్యను ధర్మాసనం సమర్థించింది. రాజ్యాంగం ప్రకారమే ఇది జరుగుతుందని పేర్కొంది.

## పేరూరు, భైరవానితిప్ప ప్రాజెక్టులు పూర్తి చేయండి

– ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

– సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభలో ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే సునీత

– ఈ ఏడాదే 2ప్రాజెక్టుల పనులు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 10:** ఉమ్మడి అనంతపురం జిల్లాకు పేరూరు, భైరవాని తిప్ప ప్రాజెక్టులు జీవనాడుల్లాంటివని ఈ రెండు ప్రాజెక్టులను పూర్తిచేయాలని సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభా వేదిక మీద ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. బుధవారం అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ విజయోత్సవసభలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారన్నారు. పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేసి మహిళాలోకానికి అండగా నిలిచారన్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రతి మహిళ ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 2వేలు, రాష్ట్ర ప్రభుత్వం 5వేలు కలిపి 7వేల రూపాయలు అందించారన్నారు. ఇలా పథకాలన్నీ అమలు చేసి మా అనంతపురం జిల్లాలో సభ ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఒక సైకో సీఎం వల్ల రాష్ట్రంతో పాటు.. మా ప్రాంతం కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని సునీత అన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో పేరూరు ప్రాజెక్టు కోసం 803 కోట్లు నిధులు మంజూరు చేసి పనులు కూడా ప్రారంభించిందన్నారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లక భూములు ఇచ్చిన రైతులు పరిహారం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రైతులకు పరిహారం అందించేలా చూడాలని జలవనురుల శాఖ మంత్రితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబును విజ్ఞప్తి చేశారు. అలాగే భైరవానితిప్ప ప్రాజెక్టు కూడా పూర్తి చేస్తే.. ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందన్నారు. ఇప్పటికే హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిచేసి ఈ ప్రాంతానికి నీరు ఇస్తున్నందుకు ఎమ్మెల్యే సునీత ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం ముగిసిన తర్వాత జిల్లాకు కొన్ని ప్రత్యేక వరాలు ప్రకటించారు. ఇందులో భాగంగా జీడిపల్లి నుంచి పేరూరు, భైరవాని తిప్ప ప్రాజెక్టులకు నీరు అందించే పనులు ఈ ఏడాదే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రకటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు...

## పుట్టపర్తిలో పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం





**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, సెప్టెంబర్,10 :** అనంతపురం జిల్లాలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభలో పాల్గొనేందు పుట్టపర్తి శ్రీసత్యసాయి విమానాశ్రయం కు బుధవారం మధ్యాహ్నం 1.30 చేరుకున్న గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాన్ కు అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. ఘన స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పి వి రత్న, శ్రీసత్యసాయి ట్రస్ట్ ఆర్ జె రత్నాకర్, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, వివిధ పార్టీ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించి సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభలో పాల్గొనేందుకు అనంతపురం కు మధ్యాహ్నం 1.42 గంటలకు హెలికాప్టర్ లో బయలుదేరి వెళ్లారు.

## సంజయ్ ఆస్తి కోసం కోర్టుకు పిల్లలు

**ముంబై :** దివంగత పారిశ్రామికవేత్త సంజయ్ కపూర్ కి చెందిన సుమారు రూ.30,000 కోట్ల ఆస్తి వివాదం తీవ్రరూపం దాల్చింది. తన ఆస్తి మొత్తం భార్య ప్రియా కపూర్‌కే చెందేలా సంజయ్ కపూర్ రాశారంటూ బయటపడిన వీలునామాను ఆయన మొదటి భార్య, నటి కరిష్మా కపూర్ పిల్లలు కోర్టులో సవాలు చేశారు. ఆ వీలునామా నకిలీదని, దానిని సృష్టించారని వారు ఆరోపించారు. ఈ మేరకు తమ తల్లి ద్వారా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.సంజయ్ కపూర్ ఆస్తిలో తమకు ఐదో వంతు చొప్పున వాటా ఇప్పించాలని కుమార్తె సమైరా, మైనర్ అయిన కుమారుడు కియాన్ కోర్టును కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ జ్యోతి సింగ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిల్లల తరఫున న్యాయవాది మహేశ్ జెఠ్మలానీ వాదనలు వినిపిస్తూ, "సంజయ్ కపూర్ మరణించిన ఏడు వారాల వరకు ఎలాంటి వీలునామా లేదని ప్రియా కపూర్ చెప్పారు. కానీ జూలై 30న జరిగిన కుటుంబ సమావేశంలో ఉన్నట్టుండి ఓ వీలునామాను బయటపెట్టారు. రిజిస్టర్ కూడా కాని ఈ వీలునామా నకిలీది" అని ఆరోపించారు.ఈ ఆరోపణలను ప్రియా కపూర్ తరఫు న్యాయవాది రాజీవ్ నాయర్ తీవ్రంగా ఖండించారు. "ఈ దావాకు విచారణ అర్హతే లేదు. ప్రియా కపూర్ చట్టబద్ధమైన భార్య. విడాకుల కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లిన వారికి ఇప్పుడు ప్రేమ, అభిమానం గుర్తుకొచ్చాయా? భర్త చనిపోయి బాధలో ఉన్న వితంతువుపై ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదు" అని ఆయన వాదించారు. అంతేకాకుండా, ఆర్కే ఫ్యామిలీ ట్రస్ట్ కింద పిల్లలకు ఇప్పటికే రూ.1,900 కోట్ల విలువైన ఆస్తులు అందాయని కోర్టుకు తెలిపారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, వీలునామా కాపీని పిల్లలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. ప్రియా కపూర్‌కు నోటీసులు జారీ చేస్తూ, రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. సంజయ్ కపూర్ మరణించిన జూన్ 12 నాటికి ఆయన పేరు మీద ఉన్న చర, స్థిరాస్తుల పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించాలని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది.గత జూన్ 12న ఇంగ్లండ్‌లో పోలో ఆడుతుండగా సంజయ్ కపూర్ కుప్పకూలి మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణానంతరం మొదలైన ఈ ఆస్తి వివాదం ఇప్పుడు కోర్టుకు చేరడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మన రాజ్యాంగం చూసి గర్విస్తున్నాం

**ఇంటర్నెట్ డెస్క్:** నేపాల్‌లో యువత నిరసనలు హింసాత్మకంగా మారాయి. దీంతో అక్కడ రాజకీయ సంక్షోభం ఏర్పడింది. కొన్ని నెలల క్రితం బంగ్లాదేశ్‌లోనూ ఇదే పరిస్థితి. ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా.. దేశాన్ని వీడి భారత్‌లో తలదాచుకుంటున్నారు. ఈ పరిణామాల నడుమ ఓ కేసు విచారణ సమయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లోని పరిస్థితులను ఉటంకిస్తూ.. మన రాజ్యాంగం పట్ల గర్వపడుతున్నట్లు పేర్కొంది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశించడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై